100) లలిత/ఝుంఝూటి

ప॥ కామధేనువై కలిగె నీధరణి। వాములు వలసినవారికి విధులు॥

చ॥ అందరు జీవులే ఆయాకర్మము। బొంది బుద్ధు లెప్పుడు వేరు।
కొందరు స్వర్గము గోరి సుఖింతురు। కొందరు నరకాన గూలుదురు॥

చ॥ దేవు డిందరికి దిక్కై యుండును। భావాభావమే బహువిధము।
దేవత లమృతాధీనమై మనిరి। తోవనె దనుజులు దురిత మందిరి॥

చ॥ పుట్టుగందరికి పొంచి కలిగినదె। దట్టపుమనసులే తమకొలది।
యిట్టె శ్రీవేంకటేశుడు సేసిన-। యట్టా నాతడు అదివో యెదుట॥